
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 25 జులై 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు :స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 వాల్ పోస్టర్లను కలెక్టర్ ఎం హరి నారాయణన్ సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఆవిష్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాల ను కేంద్ర బందాలు సందర్శించి, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, తడి చెత్త, పొడి చెత్త, మురుగు నీటి నిర్వహణ మొదలైన అంశాలను పరిశీలించి పాయింట్లు కేటాయి స్తారన్నారు. ప్రతి గ్రామంలో కూడా ప్రజలకు అవగాహన కల్పించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వికాస్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, డిపిఓ సుస్మిత పాల్గొన్నారు.



రొట్టెల పండుగకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :రొట్టెల పండుగ సందర్భంగా బారాషహీద్ దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఎం హరినారాయణన్, ఎస్పి తిరుమలేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ బారాషహీద్ దర్గాలో జరగనున్న రొట్టెల పండగ సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రొట్టెల పండుగ ఏర్పాట్లు కు సంబంధించి ఏ



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

శాఖకు కేటా యించిన విధులను ఆ శాఖ బాధ్యతతో విధులను నిర్వర్తించి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, అడిషనల్ ఎస్పీ హిమవతి, ఆర్డిఒ మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నిర్మలా దేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని భీమవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సోమవారం కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న పలు పథకాలు వారికి అందుతున్నాయ లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాభివద్ధికి తీసుకోవాల్సిన పలు సూచనలు చేశారు. ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంఇఒ ప్రసాద్ రావు ఐఎఫ్పి ఇంట్రాక్టివ్ ప్లాట్ ప్యానలను పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి -పొదలకూరు :మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు బిఎల్ఒ డ్యూటీలు చేయాలని తహశీల్దార్ వీర వసంత కుమార్ ఆదేశించడంతో వ్యతిరేకిస్తూ సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట కొంతసేపు పొదలకూరు మండల అంగన్ వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీ టీచర్స్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. తాము విధులు నిర్వహిం



చలేమని తహశీల్దార్ వీర వసంత కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. పొదలకూరు మండలం అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అధ్యక్షురాలు పి. స్వర్ణలత, యూని యన్ నాయకులు మోక్ష లక్ష్మి, పి, సుమతి, ఇందిర, జయలక్ష్మి, లక్ష్మీదేవి, బుజ్జమ్మ రమణమ్మ ఉన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రజాశక్తి-నెల్లూరు :పాదయాత్ర సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు చేసిన హామీ ప్రకారం డిపాజిట్లను చెల్లించి వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కలిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో సిపిఎం, సిపిఐ, పాల్గొని అగ్రిగోల్డ్ బాధితులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతి రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. తీవ్రమైన ఆర్థిక మానసిక ఒత్తిడులకు గురవుతున్న అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే డిపాజిట్లు ఇప్పించి వారిని కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు నేటి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలన్నారు.



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రూ.24 వేలు లోపు ఉన్న డిపాజిట్ దారులకు రూ.1,183 కోట్లు కేటాయించి 14 లక్షల మందికి సంపూర్ణ న్యాయం చేస్తామని నమ్మబలికి నేటికి అమలు చేయకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన రాని పక్షంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన అగ్రిగోల్డు బాధితులను ఐక్యం చేసుకొని విజయవాడలో భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, పులిగండ్ల శ్రీరాములు, సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి, వి.నాగేంద్ర పాల్గొన్నారు.

పంచాయతీల నిధులు జమచేయాలి

ఎపి సర్పంచుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

పంచాయితీల అభివృద్ధికి కేంద్ర ఆర్థిక సంఘం నుంచి విడుదలైన మొత్తం రూ. 4,041 కోట్ల నిధులు తక్షణమే పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని ఎపి సర్పంచ్ సంఘం ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కందమూడి శివకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏపి సర్పంచ్ సంఘం పిలుపు మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు సర్పంచ్‌లు నిరసన ప్రదర్శన చేపట్టారు.కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.కందమూడి శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ గ్రామ వాలం టీర్లను, గ్రామ సచివాలయాలను 73,74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జి, 11వ షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచా యితీలలో విలీనం చేసి సర్పంచ్‌ల ఆధ్వర్యంలోనే అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. సర్పంచ్‌ల, ఎంపిటిసిల గౌరవ వేతనాలను రూ.15 వేలకు, ఎంపిపి, జడ్‌పిటిసిలకు రూ.30 వేలకు పెంచి అందజే యాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ఎదుట సర్పంచ్‌లు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే రాజీలేని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఎపి సర్పంచ్‌ల సంఘం ఉమ్మడి నెల్లూరు జిలా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జాషువాకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక కెఎసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుర్రం జాషువా వర్ధంతిని ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మీసాల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుర్రం జాషువా చిత్రపటానికి పూల మాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా రచనల్లో సర్వమానవ సమానత్వం కనపడుతుందని, గుర్రం జాషువా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారన్నారు. అనంతరం సీనియర్ అధ్యాపకులు సురేష్ కళాశాల తెలుగు అధ్యాపకులు ఎ. సుధీర్ , పులి చెంచయ్య , కె.శ్రీనివాసులు కళాశాల లైబ్రరీన్ బి. బసిరెడ్డి ఆయన జీవిత వత్తాంతం రచనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వైఎస్ఆర్ నేతన్న నేస్తం
దరఖాస్తు తిరస్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ నేతన్న నేస్తానికి మోకాలాడుతున్నారు. మండలంలోని వెంకనపాలెం గ్రామానికి చెందిన చేనేత సుధాకర్ వైఎస్ఆర్ నేతన్న నేస్తం ఆర్థిక సాయం కోసం నెల్లూరు లోని స్టోన్‌హౌస్‌పేటలోని చేనేత కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తనకు వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా లబ్ధి చేకూరుతుందని సుధాకర్ ఆశించాడు. అయితే తన దరఖాస్తును ఎడి అకారణంగా తిరష్కరిం చాడని సుధాకర్ చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సుధాకర్ తన గోడును సో మవారం విలేకర్ల ముందు వెళ్లబోసుకున్నాడు. ఇప్పటికైనా తనకు నేతన్న నేస్తం వచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.



అక్రమ అరెస్టులకు ఖండన

ప్రజాశక్తి-కందుకూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంతంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న దళిత జెఎసి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అమరావతి ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం అసైన్డ్ భూములను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా ఇచ్చిన దళిత రైతులకు కౌలు డబ్బులు చెల్లించకుండా కాలయాపన ప్రభుత్వం కాలయాలపన చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో దళిత జెఎసి నాయకులు ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నినరసన తెలుపుతుంటే సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పకుండా అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పేదలకు , దళితులకు న్యాయం చేయాలని వారిపక్షాల నిలబడి పోరాటం చేస్తున్న దళిత జెఎసి నాయకులు పులి చిన్న అతని అనుచరులను పోలీసులుఅరెస్టు చేయడం సరికాదన్నారు.

యువగళం పాదయాత్రలో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కొనసాగుతోంది. ఆది కందు కూరు టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు, ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ ఆయన వెంట నడిచారు. మార్కాపురం నియోజకవర్గ ంలోని ఫిర్దోస్ నగర్ లోని ముస్లిముల సమస్యలను ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రసూల్ ద్వారా తెలుసుకొని రఫీ వారి సమస్యలన్నీ నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు రఫీ తెలిపారు. ముస్లిముల సమస్యల పరిష్కారానికి త్వరలోనే తమ పార్టీ విధానాన్ని ప్రకటిస్తుందని లోకేష్ తెలిపినట్లు రఫీ తెలిపారు.



లోకేష్ వెంట నడుస్తున్న ఇంటూరి, రఫీ

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సమీపంలోని సిటిఆర్ వద్ద ఆటో, బైకు ఢీకొని సోమవారం ప్రమాదం జరిగింది. ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ఆ సమయంలో అటువైపు వెళ్తున్న కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే స్పందించి గాయపడ్డ వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వెంటనే 108 కి ఫోన్ చేసి వివరాల అందించారు. 108 వాహనం వచ్చేవరకు అక్కడే ఉండి గాయపడ్డ వారిని అంబులెన్స్‌లో ఎక్కించి ఆస్పత్రికి తరలించారు.



క్షతగాత్రులకు సహాయపడుతున్న ఇంటూరి

'స్పందన'కు ఐదు అర్జీలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపల్ కార్యాల యంలో సోమ వారం జరిగిన స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఐదు అర్జీలు వచ్చినట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీరామ్ మూర్తి తెలిపారు. సెక్షన్ హెడ్లు అందరూ పాల్గొన్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలని కమిషనర్ కోరారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధి. కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాం గణంలో డిఆర్ఒ వెంకట నారాయణమ్మ, జడ్పీ సిఇఒ చిరంజీవి, డిపిఒ సుస్మిత తో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డిఆర్‌డిఎ ఐసిడిఎస్ పిడిలు కె. సాంబశివారెడ్డి, హేనా సుజన్ , డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం. పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ ఈ కష్ణమోహన్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాం జనేయులు, డిఇఒ గంగా భవాని, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి ఉన్నారు.



కమిషనర్ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

కమిషనర్ కార్యాలయంలో...

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి ఫిర్యాదు సూచించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం అందిం చాలని ఆదేశించారు. అనంతరం ప్రజలనుంచి నేరుగా అర్జీలను కమిషనర్ స్వీకరించారు

వృద్ధురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-నెల్లూరు :భర్త, నలుగురు కుమారులను కోల్పోయి, వద్ధాప్యంలో ఎటువంటి ఆదరణ లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఓ వద్ధురాలికి జిల్లా అధికారులు అండగా నిలిచారు. ఆరణి బుజ్జమ్మ అనే 90 ఏళ్ల వృద్ధురాలు ప్రతిరోజు అల్లిపురం నుంచి వచ్చి నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్‌కు వచ్చి టెంకాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. ప్రభుత్వం వద్ధాప్య పింఛన్ ఇస్తున్నప్పటికీ, పోషణకు, మందులకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఓ దినపత్రికలో ప్రచు రించగా జిల్లా అధికారులు స్పందించారు. ఆమెకు రూ. 17,500 ఆర్థిక సాయంగా అందజేసి అండగా నిలిచారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఎం హరి నారాయణన్ సమక్షంలో ఆమెకు నగదు అంద జేశారు. ఆ వృద్ధు రాలికి ప్రతి నెల అవరమైన మందులు అందజే యాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్యను ఆదేశించారు.ఆమెకు అంగీకారం అయితే వద్ధాశ్రమంలో చేర్పించాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారా యణమ్మ, డి ఆర్ డి ఏ పీడీ సాంబ శివారెడ్డి, డిఎంహెచ్ఒ పెంచలయ్య, హౌసింగ్ పీడీ నాగరాజు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఇరిగేషన్ ఎస్ ఈ కష్ణమోహన్ ఉన్నారు.



ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలని వినతి

పజాశక్తి-కందుకూరు : జిల్లాలోని వరికుంటపాడుకు చెందిన 33 మంది రజకులకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చారని, ఇప్పటి వరకూ స్థలాలు చూపించలేదని వెంటనే చూపించాలని కోరుతూ కందుకూరు సబ్ కలెక్టర్‌కు సోమవారం అర్జీ అందజేశారు. 1997లో సర్వేనెంబర్ 196-1లో 33 మందికి ఇళ్ల స్థలాలుగా డి ఫామ్ పట్టాలు ఇచ్చారని, ఒక్కొక్కరికి నాలుగున్నర సెంట్లు చొప్పున పట్టాలు ఇచ్చినప్పటికీ సర్వే చేసి హద్దులు చూపించలేదన్నారు. దీనిపై ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి 2020లో చెప్పామన్నారు. తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించమని చెప్పారన్నారు. ఆనాటి నుంచి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం కాలేదన్నారు. వీఆర్వో శేషారెడ్డి పట్టాలకు సంబంధించిన విషయంపై నివేదిక తయారు చేసి కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి పంపుతున్నట్లు చెప్పారని, దీంతో సమస్య పరిష్కారం ఇక్కడికి వచ్చినట్లు వారు తెలిపారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సిపిఐ నగర కార్యదర్శిగా 'అరిగెల'

ప్రజాశక్తి -నెల్లూరు :నగరంలో సి.పి.ఐ 25 వ నగర మహాసభలు ఆదివారం జరిగాయి.ఈ మహాసభలలో 25 మందితో నూతన సమితి , 11మంది తో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నగర కార్యదర్శి గా అరిగెల నాగేంద్రసాయి , సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్రసాయి పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. నగరంలో సిపిఐ అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉన్నదన్నారు. నగరంలో ఇబ్బంది కరంగా ఉన్న గుంతల రోడ్లు పూడ్చి , ట్రాఫిక్ సమస్యలు నియంత్రణ చేయాలి , నగర పరిధిలో నూతనంగా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న టోల్ ప్లాజా ను ఏర్పాటు చేయ కుండా ఆపివేయాలని డిమాండ్ చేశారు. టమోటా ధరలు తగ్గించేందుకు చర్యలు తీస ుకోవాలన్నారు.



డిపాజిట్లు చెల్లించినవారందరికీ
ఇళ్లు మంజూరు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు : జి ప్లస్ త్రీ ఇళ్ల కోసం డిపాజిట్ కట్టిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కందుకూరు మున్సిపల్ కార్యాలయంలో సిపిఎం నాయకులు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో గతంలో జి ప్లస్ త్రీ ఇళ్ల కోసం మున్సిపల్ అర్జీలు సేకరించి అర్హత కలిగిన వారికి జి ప్లస్ త్రీ ఇళ్లు మంజూరు చేసి వారి చేత బ్యాంకులో డిపాజిట్లు కట్టిం చారన్నారు. వారిలో నేరుగా జి ప్లస్ త్రీ ఇళ్ల కోసం అర్జీలు పెట్టుకున్న వారు ప్రభుత్వం నుంచి పట్టాలు పొందిన వారు కూడా జి ప్లస్ త్రీ ఇళ్లకు అర్జీ పెట్టకున్నారన్నారు. దీంతో సుమారు 84 మందికి మున్సిపల్ అధికారుల వారికి నోటీసులు పంపారు. వారికి జి ప్లస్ త్రీలో ఇల్లు మంజూరు కావాలని కొన్ని ఇబ్బందులు ఉన్నాయని , వాటి వల్ల తమకు మంజూరు కావడం లేదని శాంక్షన్ కావటం చెబుతున్నారన్నారు. గతంలో ఎప్పుడో మంజూరు చేసి డిపాజిట్ కట్టించుకొని ఇప్పుడు 'మీ ఇల్లు మంజూరు ఆగిందని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే వారందరికి జి ప్లస్ త్రీ లో ఇళ్లను కేటాయించాలని స్పందనలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఎ గౌస్ కమిషనర్‌ను కోరారు.



కమిషనర్‌తో చర్చిస్తున్న సిపిఎం నాయకులు

'సోమిరెడ్డి' వ్యాఖ్యలు సిగ్గుచేటు

ప్రజాశక్తి - పొదలకూరు : అవినీతి గురించి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందని పొదలకూరు ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. పొదలకూరు ఆర్ అండ్ బి విశ్రాంతి గహంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సోమిరెడ్డి షిఫ్ట్ ఆపరేటర్ల పోస్టులను వేలంపాట పెట్టి రూ. లక్షలు దండుకున్నారని ఆరోపించారు. రైతు రథాల పేరుతో ట్రాక్టర్ల యాజమాన్యాలను బెదిరించి పైకం వసూలు చేశారన్నారు. సోమిరెడ్డి తాను మాట్లాడిన మాటలకు ఏ ఒక్క దానికీ కట్టుబడి ఉండే పరిస్థితి లేదన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు జనాల్లో కనిపిస్తాడని, ఎన్నికల అనంతరం అడ్రస్ లేకుండా పోతారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో వరుసగా నాలుగు సార్లు ఓడిపోయిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.. పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మల మాట్లాడుతూ సోమిరెడ్డి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతన్నారన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అర్ధరాత్రి సమయంలో కూడా పేదలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం బ్రహ్మయ్య, ఎంపీటీసీ గుంటి శ్రీనివాసులు,మండల వైకాపా నాయకులు సోమా భాస్కర్, వూకోటి లక్ష్మీ నారాయణ, మొలబంటి శేఖర్, దాదిబత్తిన భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



847 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని పెదపవని-1,పెదపవని-2, ముత్యాల పాడు, చినపవని సచి వాలయాల్లో సోమవారం డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు ఫేజ్-3లో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. 60 ఏళ్లు పైన ఉన్న 847 మందికి పరీక్షలు చేశారు. కెవి. సుబ్బయ్య, ఎన్.కోటేశ్వరరావు, పి.గోపి, బి.గురవయ్య, సి.సుబ్రమణ్యం, వైద్యాశాల సిబ్బంది పాల్గొన్నారు.



ముత్యాలపాడు సచివాలయంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
ఇద్దరు గర్భిణులకు కాన్పులు

ప్రజాశక్తి - లింగసముద్రం : మండల కేంద్రమైన లింగసముద్రంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఇద్దరూ గర్భిణిలకు డాక్టర్ అనురాధ సాధారణ కాన్పులు నిర్వహించారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని డాక్టర్ చెప్పారు.పుట్టిన బిడ్డలకు జీరో డోసులు,వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు తెలిపారు.అదే విధంగా జననీ సురక్ష యోజన కింద వెయ్యి రూపాయలు బ్యాంక్ అకౌంట్ జమ చేయడం జరిగిందని, జననీ ధ్రువీకరణ పత్రములను కూడా వెంటనే ఇచ్చామని చెప్పారు.



తల్లికి బిడ్డను అందజేస్తున్న డాక్టర్ అనురాధ

సిఐ గిరిబాబుకు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : సిఐ గిరిబాబును మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎస్‌పి డాక్టర్ కె తిరుమలేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం సంతోషదాయకమన్నారు. గంజాయి సరఫరా చేసే ముఠా చాకచక్యంగా పట్టుకున్న సిఐకు ఈ అవార్డు తీసుకోవడం సంతోషమని, ఇలాంటి మరెన్నో అవార్డులను అందుకుంటూ ఉన్నత స్థాయిని చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సిఐను పలువురు సర్పంచ్‌లు, మండల సచివాలయ జెసిఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

బాలకృష్ణపై విమర్శలు సరికావు

ప్రజాశక్తి-కావలి : తమ అభిమాన హీరో నందమూరి బాలకృష్ణను సిఎం జగన్ విమర్శించడం పనికిమాలిన చర్యగా బాలకృష్ణ ఫ్యాన్స్ అభివర్ణించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయం ఆవరణలో కావలి డివిజన్ వైడ్ నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ, నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుపై వెంకటగిరి వేదిక భరోసా సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకించి నందమూరి బాలకృష్ణను ఉద్దేశించి ఆయన స్థాయికి దిగజారి మాట్లాడారని తెలిపారు. ఈ మాటలను నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివిజన్ వైడ్ బాలకృష్ణ ఫ్యాన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు భోగినేని శ్రీనివాసరావు, అధ్యక్షులు జ్యోతిబాబు రావు, ప్రధాన కార్యదర్శి చవల రామకృష్ణ, సలహాదారు గుత్తికొండ కిషోర్‌బాబు, ద్రోణాదుల వెంకటరావు, అక్కిలిగుంట సూర్య ప్రకాష్‌రావు, కొమిల్ల, మహేష్ నాయుడు, అంబటి కిషోర్, షేక్.రఫీ, ఉప్పాల శ్రీనివాసులు, కొండ వెంకట్రావు, మద్దూరు రవి, కంచర్ల రాము, షేక్ కాలేషా, తిరుపాలు, ఇంజం మనోహర్, పోసిన శ్రీనివాసులు, గంగినేని సురేంద్ర, అభిమానులు పాల్గొన్నారు.

మోహన్‌రాజుకు సన్మానం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోట్లూరి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం, శ్రీకాళహస్తి కళ్యాణ మండపంలో ఆదివారం అత్యంత వైభవంగా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. నూతన తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా స్నేహ శీలి "కె.మోహన్ రాజు" నియమితులైన సందర్భంగా ఆయనకు కావలి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారస్తులు చిన్నా వెంకటసుబ్బయ్య, పాదర్తి నాగరాజు, సువర్ణ హోం నీడ్స్ శ్రీనివాసులు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

'ఇంద్ర ధనస్సు'పై సదస్సు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం డాక్టర్ కరిష్మా అధ్యక్షతన ఇంద్ర ధనస్సుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వయసు వరకు పిల్లలకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించి సకాలంలో టీకాలు వేస్తున్నారా లేదా అని గుర్తించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. టీకాలు సక్రమంగా వేయించుకోని వారిని గుర్తించి వారికి ఆగస్టు 7వ తేదీ నుండి 5 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి టీకాలు వేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎఒ వి.రవికుమార్, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు, అధికారులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కావలిరూరల్ : జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం తుమ్మలపెంట నుండి కొత్తసత్రం వరకు భారీ బైక్ ర్యాలి నిర్వహిచారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మానుక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు. మత్యకార గ్రామంలోని యువత, మహిళలు, అడుగడుగునా హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మానుక్రాంత్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మెను వెంకట సుబ్బయ్య, కావలి టౌన్ ప్రెసిడెంట్ పొబ్బ సాయి, నాయకులు వెంకయ్య, లక్ష్మణ్, బాలు, రామకృష్ణ, రిషికేష్, మస్తాన్, సుధీర్, మురళి, ఆలా శ్రీనాథ్, నాగార్జున, ప్రవీణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులకు సోమవారం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల కేశవులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సిబ్బంది బదిలీ ఉపాధ్యాయులు శాలువాలు పూలమాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం బదిలీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమపై విద్యార్థులు ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది చూపిన ఆదరాభిమానాలు మరువలేమన్నారు.

నేటి నుంచి శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు మంగళ, బుధవారాల్లో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో శిక్షణా తరగతులు జరుగుతాయని ఎంఇఒ షేక్.మస్తాన్‌వలీ పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం గండిపాలెం అపసముద్రం కృష్ణంపల్లి, బిజ్జంపల్లి బుధవారం ఉదయగిరి వెంగళరావునగర్ గడ్డంవారిపల్లి, జి.చెరువుపల్లి పాఠశాలలో కాంప్లెక్స్‌లో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ప్రాజెక్టుల నిర్వహణపై వేమిరెడ్డి ప్రశ్న

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించబడిన నాలుగు స్మార్ట్ సిటీలలో, స్మార్ట్ సిటీస్ మిషన్ కింద 281 ప్రాజెక్టులు మంజూరు కావడం వాస్తవమేనా అని సోమవారం పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. అమరావతిలో 13 ప్రాజెక్టులు, కాకినాడలో 22, తిరుపతిలో 47 ప్రాజెక్టులు, విశాఖపట్నంలో 8 ప్రాజెక్టులు పూర్తి కావలసినవి ఉన్నాయనే విషయం వాస్తవమేనా అని అడిగారు. ప్రాజెక్టులు ఎప్పటిలోగా పూర్తవుతాయో తెలపాలని ప్రశ్నించారు.

జాషువాకు నివాళులు

ప్రజాశక్తి-కోవూరు : ప్రజానాట్యమండలి, కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సీతా పోలయ్య భవనంలో గుర్రం జాషువా వర్థంతి సభ నిర్వహించారు. నెల్లూరు టౌన్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడారు. గండవరపు శేష య్య, తిరుపాలు, విజయికు మార్, రఘురామయ్య, ప్రభుదాసు, బాబు, బుజ్జయ్య, మోహ న్, రత్నమ్మ, శివ, కరిముల్లా, మస్తానయ్య, గోవర్ధన్, కాలేషా, నరసయ్య, తదితరులున్నారు.

పొదుపు పరిమితిని పెంచుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు : ప్రతి పొదుపు సభ్యులు పొదుపు పరిమితిని విధిగా పెంచుకోవాలని డిఆర్ డిఎ డిపిఎం కామాక్షి సూచించారు. స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథకం కార్యాలయంలో ఆర్థిక కార్యకలాపాల నిర్వహణపై సంఘ బంధం విఒఎలు సంఘమిత్ర కార్యవర్గ సభ్యులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిఎం రుక్మిణీ, సంఘమిత్ర అధ్యక్ష కార్యదర్శులు కోటేశ్వరమ్మ, సుశీలమ్మ, సీసీలు సునీల్, ఉదయ్, మమత, శోభ, శ్రీదేవి, సుకన్యలు పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న లారీ

ప్రజాశక్తి-కొడవలూరు : ట్రావెల్ బస్సును వెనుక నుంచి మినీ లారీ ఢీకొంది. దీంతో బస్సులోని ముగ్గురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని టపాతోపు హైవేపై సోమవారం చోటుచేసుకొంది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.

ప్రత్యేకపూజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : కోటి కుంకుమార్చన మహాయజ్ఞం సందర్భంగా దేవస్థాన ఛైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు అధ్వర్యంలో సోమవారం కోటి కుంకు మార్చన పూజ నిర్వహించారు. దేవస్థాన ఛైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు ఉన్నారు.

మణిపూర్ సిఎం రాజీనామా చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి

మణిపూర్ రాష్ట్రంలో గిరిజన మహిళల పై జరిగిన సామూహిక అత్యాచారానికి నిరసనగా ఆ రాష్ట్ర సిఎం రాజీనామా చేయాలని సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఇటీవల మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా తిప్పడం ఒక మహిళపై అత్యాచారం చేయడం జరిగిన ఘటనపై సభ్య సమాజం తలదించుకునే లాగా ఉందని విమర్శించారు. జరిగిన ఘటనకు ఆందోళనలు చేస్తుంటే ఇక్కడి ముఖ్యమంత్రి ఇదేనా ఇంకా చాలా ఘటనలు జరిగి ఉన్నాయని చెప్పడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. జరిగిన ఘటనకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. దానిని ప్రధానమంత్రి మోడీ సీరియస్‌గా తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

న్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మహిళలకు భద్రత లేకుండా పోతుందని, అత్యాచారాలకు పాల్పడిన వారికి తగిన రీతిలో శిక్షలు పడటం లేదని ఆరోపించారు. ఇలాంటి ఘటనలపై ప్రజాస్వామికవాదులు ప్రజలు ముఖ్యంగా మహిళలు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జి.మధు సూదన్ రావు, పెంచలనరసింహ, నాయకులు కె.జాన్, గౌరీశంకర్, చెన్నయ్య, అన్వర్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను అత్యంత దారుణంగా నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం చాలా దుర్మార్గమని దీనిని వ్యతిరేకిస్తూ సోమవారం పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెం నాగరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎపిసిసి పిలుపుమేరకు ఎపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి సూచనల మేరకు ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఎపిసిసి ప్రధాన కార్యదర్శి చేవూరు శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బిజెపి గుండాల నుండి మణిపూర్ రాష్ట్రాన్ని కాపాడాలని అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మస్తానయ్య, రాంభీ, కొండా సతీష్, రొక్కల చిరంజీ, నందకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

బస్ సర్వీస్ సమయాన్ని మార్చాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

గతంలో పామూరు నుండి ఉదయం 5 గంటలకు తిమ్మారెడ్డిపల్లి, టి.కొండారెడ్డి పల్లి, దక్కునూరు, రొంపి దొడ్ల చాకలికొండ మీదగా నెల్లూరు వెళ్లే బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించాలని సుమారు 17 గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. వరికుంటపాడు మండలంలోని తిమ్మారెడ్డిపల్లి, టి కొండారెడ్డిపల్లి, దక్కునూరు, రొంపి దొడ్ల, నరసింహాపురం, గణేశ్వపురం, గ్రామాలతో పాటు వింజమూరు మండలంలో కీలకమైన సాకలికొండ, బత్తిన వారిపల్లి, తదితర గ్రామాల ప్రజలకు ఎంతో అందుబాటులో ఉన్న ఆ సర్వీసును అర్థాంతరంగా సమయాన్ని మార్చడం వల్ల విద్యార్థులకు, ఉద్యోగులకు, అత్యవసరంగా నెల్లూరు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే సాయంత్రం వేళల్లో నెల్లూరు నుండి పామూరుకు వచ్చి తిరిగి చాకలి కొండ మీదగా వెళ్లాల్సిన సర్వీసును అలా కాకుండా వరికుంట పాడు, దుత్తలూరు, మీదుగా వెళ్తుండడంతో పామూరులో పలు కాలేజీలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎందుకంటే ఈ రహదారిలో ఆటోలు గానీ, మరే ఇతర వాహనాలు అందుబాటులో ఉండవు. ఫలితంగా కొన్ని గ్రామాలకు తిమ్మారెడ్డిపల్లి నుండి కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు, నుండి దినం దిన వారు స్వగ్రామాలకు వెళ్లడానికి కూడా ఈ బస్సు అందుబాటులో ఉండేది. కానీ ఈ బస్సు వేళలు అర్థాంతరంగా మార్చి వేయడంతో అలాంటి ప్రయాణికులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెల్లూరు ఆర్టీసీ డిపో వారు ఈ పరిస్థితిని అధ్యయనం చేసి ఈ సర్వీస్ ను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

తెగులు నివారణపై జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో వరి పంట సాగు చేసే రైతులు పంటలో కెఎన్ఎం 1638 రకంలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఉందని జాగ్రత్తలు వహించాలని వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.

కెవిపిఎస్ నిరసన



నిరసన చేపడుతున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డి పాలెం తిప్ప ప్రాంతంలో తమ స్వాధీనంలో ఉన్న భూమిని ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకుంటుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో దళితులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా దళిత కుటుంబాలు ఆ స్థలంలో గడ్డివాము వేసుకొని పశువుల పాడి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ తరుణంలో అధికార పార్టీకి చెందిన చోటా నాయకులు ఆ భూమిని స్వాధీనం చేసుకొని ఇళ్ల స్థలాలకి ఇవ్వాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. దీనిని కెవిపిఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దళితుల అనుభవంలోని భూమిని వారికే అప్పగించాలని, లేనిపక్షంలో కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రఘురామయ్య, మండల కార్యదర్శి మోహన్ రావు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, కౌలు సంఘం నాయకులు బుజ్జయ్య, ఎస్‌కె. బాబు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు భాస్కర్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



సంగం మండలం అరవపాలెం వద్ద కాలవలో పడిన స్కూల్ బస్ ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడిన ఉపాధ్యాయురాలు తోడేటి విజయశాంతిని సోమవారం 20వ వార్డు కౌన్సిలర్, ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సూరా భాస్కర్ రెడ్డి పరామర్శించారు. ఆయనతోపాటు అధ్యక్షులు ఒంటేరు మల్లికార్జున, బీసీ నాయకులు తోడేటి వెంకటయ్య పాల్గొని పరామర్శించారు.

లైన్‌మెన్‌కు బిఎల్‌ఒ డ్యూటీ

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని సాయిపేట పంచాయతీ లైన్‌మెన్ మురళికి బిఎల్‌ఒ డ్యూటీ చేయడంతో గ్రామంలో నిత్యం కరెంటు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇదేమని లైన్‌మెన్‌ను అడగగా తనకు బిఎల్‌ఒ డ్యూటీ వేశారని, తాను అధికారుల ఆదేశాల మేరకు బిఎల్‌ఒ డ్యూటీ చేస్తున్నానని తెలిపారు. పలుమార్లు ప్రజలు విద్యుత్ లేక ఇబ్బందులు పడుతున్నారని డ్యూటీ తీసేయమని అడిగినప్పటికీ అధికారుల్లో ఎటువంటి స్పందన రాకపోవడంతో చేసేదేమీ లేక డ్యూటీ తప్పనిసరిగా చేయాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయంపై కొండాపురం తహశీల్దార్ వివరణ కోరగా ఆయన ఫోన్‌లైన్‌లో అందుబాటులో లేరు. పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవులు వివరణ కోరగా నెల రోజులు పాటు బిఎల్‌ఒ డ్యూటీ ఉంటుందని అయితే దాంతోపాటు పనిచేస్తున్న జెఎల్ఎం డ్యూటీ కూడా చేయాలని చెప్పామన్నారు. అంతరాయం కలుగుతున్న విషయం తొందరలోనే సమస్య పూర్తయ్యేలా చూస్తామని తెలిపారు.

చిన్నారి పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి-కావలి : గుంటూరు జిల్లా, పెద్దకూరపాడు, నీలిమనర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ ఎమ్.జ్ఞ్యానేష్ రెడ్డి - శౌరీ దంపతులు సంయుక్త సేవా సంస్థ ద్వారా సంరక్షిస్తున్న ఎమ్.అంజలి పుట్టినరోజును సోమవారం వెంగళరావు నగర్లోని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్ అజిత్ బాబు, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని అంజలికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

దళిత, గిరిజనులకు భూ పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-కావలి



దళిత, గిరిజనులకు తక్షణమే భూ పంపిణీ చేయాలని, అక్రమంగా గ్రావెల్ తవ్వుకొని వందల ఎకరాలు సర్వనాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సమితి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారితో కలిసి వివరాలు తెలియజేశారు. అల్లూరు మండలం ఆములూరులోని 363 సర్వే నెంబర్లు 170 ఎకరాలు ఉండగా 80 ఎకరాల్లో గ్రావెల్ తవ్వుకున్నారన్నారు. వారికి ఎలాంటి అనుమతి లేనప్పటికీ పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూము ల్లోని గ్రావెల్‌ను ట్రైల్స్, కంపెనీలకు అమ్ముకుంటూ కోట్లు గడిస్తున్నారని తెలియజేశారు. దగదర్తి మండలం కౌరుగుంట, దామవరం, బోగోలు మండలంలోని తిప్ప, కావలి మండలంలోని రుద్రకోట ఇంకా అనేక చోట్ల ఇప్పటికి గ్రావెల్ తవ్వకాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. తద్వారా స్థానిక అధికార పార్టీ నాయకులు రూ.కోట్లు గడిస్తున్నారని తెలియజేశారు. భూములు సర్వనాశనం చేసి ఎందుకు పనికిరాకుండా వందల ఎకరాలు చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లూరు మండలంలో సింగపేట గ్రామంలో వందల ఎకరాల భూములు ఒక్కొక్కరు 50 ఎకరాలకుపైగా సాగు చేసుకుంటు న్నారని, ప్రభుత్వ భూములు కావలి డివిజన్లో ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల్లో ఉన్న వాటి జోలికి తహశీల్దార్లు, అధికారులు ఎవరూ పోవడం లేదని వారిపై చర్యలు తీసుకోవడంలేదన్నారు. భూమిని సేకరించి పేద వర్గాలకు పంపిణీ చేయాలని అధికారులను వారు కోరారు. కార్యక్రమంలో బాపట్ల సత్యవతి, భాస్కర్, జాషువా విజయరత్నం, ఆనందరావు, విజయలక్ష్మి, ఆంజనేయులు, లలిత కుమారి పాల్గొన్నారు.

ఫేక్ సర్టిఫికెట్లను రద్దు చేయాలి

ప్రజాశక్తి-సంగం

ఆత్మకూరు పట్టణంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పాముల కులస్తులను ఎస్‌టిలలో చేర్చి వారికి ఎరుకుల ఎస్‌టి ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చారని ఆ ఫేక్ సర్టిఫికెట్లను రద్దు చేయాలని గిరిజనులు పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు సోమవారం స్పందనలో వందమంది గిరిజనులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాముల కులస్తులు బిసి ఎ అయినా ఎస్‌టి ఎరుకుల సర్టిఫికెట్లు మంజూరు చేశారని తెలిపారు. ఇదంతా ఆత్మకూరు తహశీల్దార్ లక్ష్మి నరసింహ ఇచ్చారన్నారు. పాముల కులస్తుల ఓట్లు కావాలనే నెపంతో రాజకీయ నాయకులు ఒడిగట్టి పనిచేశారని తెలిపారు. వెంటనే ఇచ్చిన 300 ఫేక్ సర్టిఫికెట్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ మేరకు కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఇచ్చిన ఫేక్ సర్టిఫికెట్లు రద్దుచేసి, ఎస్‌టిలు కానీ వారికి ఎస్‌టి సర్టిఫికెట్లు మంజూరు చేసిన ఆత్మకూరు తహశీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు, నల్గొండ శివ, దేవరకొండ రమణయ్య, పీరిగా తిరుపతయ్య, పూర్స వెంకటస్వామి, కట్ట వెంకటేశ్వర్లు, పూజారి మల్లికార్జున, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోపణలు చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు పట్టణంలో ఎరుకులసాని నగర్‌లో నివసిస్తున్న ఎరుకుల కులస్తులు తాము ఎస్‌టి కులానికి చెందిన వారమని తమకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన విషయంలో తమ కులానికి సంబంధం లేని నకిలీ కుల అధ్యక్షులు నల్గొండ.శివకృష్ణ మరికొందరు కుల సంఘం అంటూ ఇటీవల స్థానిక అధికారులకు తమ కులంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వినతిపత్రం అందజేయడాన్ని తప్పుపడుతూ సోమవారం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒకు వినతిపత్రాన్ని అందజేశారు. మొదట వీరు తమ ఇంటి నుండి ర్యాలీగా బయల్దేరి ఆర్‌డిఒ కార్యాలయం వద్దకు చేరుకొని కార్యాలయం ఎదుట తప్పుడు ఆరోపణలు ఖండిస్తూ, కుల సంఘ నకిలీ అధ్యక్షుడు శివకృష్ణపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. గురునాథం తిరుపతయ్య, నాగులూరు చిన్నబయ్య, గురునాథం ప్రసాద్, పూజారి అశోక్, దాసరి ప్రసాద్, దేవరకొండ మల్లేశ్వరి, ఆవుల శ్రీహరి, కామాచి. అమర, నల్లబాయి.ఏలీనా, సోగా.లక్ష్మీ కళా తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు సుమారు 200 మంది ఎరుకుల కులస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

వలంటీర్ల జోక్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఓట్లు నమోదు ప్రక్రియలో బిఎల్‌ఒలతో వలంటీర్ల జోక్యం ఉంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు తప్పదని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 21వ నుంచి ఆగస్టు 21వ తేదీ వరకు జరిగే ఓటర్ల నమోదు ప్రక్రియలో ఎన్నికల సంఘం నియమించిన బిఎల్‌ఒలు మాత్రమే పనిచేయాలని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ వలంటీర్లు పాల్గొంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు తప్పదని, ఓటర్ల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే వలంటీర్ల జోక్యం తగదని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా ఏ బూత్‌లో అయినా వలంటీర్లు జోక్యం చేసుకుంటే ఫొటోలతో సహా జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని నూటికి నూరుశాతం పారదర్శకమైన ఓటర్ల నమోదు ప్రక్రియ జరగాలని ఆయన కోరారు. జిల్లాలో ఎక్కడ దొంగ ఓట్లు నమోదుకు అవకాశం లేకుండా బిఎల్‌ఒలు నిష్పక్షపాతంగా ఓటర్ల నమోదు ప్రక్రియ జరగాలని జిల్లా ఎన్నికల అధికారుల పర్యవేక్షణ ఉండాల న్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసి ఓటు హక్కు కల్పించాలన్నారు.

అయ్యంకి వెంకటరమణయ్య జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలను సోమవారం పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఇన్‌ఛార్జి శ్రీనివాసరాజు మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య తూర్పుగోదావరి జిల్లా కొరికుదురు గ్రామంలో 1890 జూలై 24న జన్మించారని తెలిపారు. రాష్ట్రమంతటా పర్యటించి పెద్ద గ్రంథాలయాలు ఏర్పాటుకు కృషి చేశారన్నారు.. ఈ సందర్భంగా గ్రంథాలయ సిబ్బంది పాఠకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రికార్డ్ అసిస్టెంట్ ఎల్.తనూజ, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి మర్రిపాడు క్లస్టర్‌కు చెందిన రైతులు 1252 పొగాకు బేళ్లను రైతులు వేలం కేంద్రానికి తీసుకురాగా, వీటిలో 1179బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 12బేళ్లను తిరస్కరించారన్నారు. వీటిలో ఎన్ఎస్ 05, ఎన్‌బి 02, సిఆర్ 05ఉన్నాయని తెలిపారు. అధిక బరువుతో ఉన్న 61పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారన్నారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.250 కాగా కనిష్ఠధర రూ.150, సగటుధర రూ.231.84నమోదు కాగా, 15మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

'శ్రీ చైతన్య' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


అనుమతులు లేకుండా స్కూల్ బస్ నడుపుతున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఆత్మకూరు డి.ఎస్.పి.కి, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌కు బిఎస్‌పి ఆత్మకూరు అధ్యక్షులు నందా ఓబులేష్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్‌కు సంబంధించిన బస్సు సంగం మండలం జెండా దిబ్బ పంచాయతీ అనుబంధ గ్రామమైన ఆరవపాలెం సమీపంలో నెల్లూరు నుండి ఆత్మకూరు వచ్చే క్రమంలో శ్రీ చైతన్య స్కూల్‌లో బోల్తా పడిందన్నారు. లోతు తక్కువగా ఉండటంతో సిబ్బంది ప్రాణాలు దక్కించుకున్నారని తెలిపారు. ఆ బస్సులో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది 30 మంది ఉండడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారన్నారు. అనుమతులు లేకుండా పిల్లల జీవితాలతో ఆడుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని బస్సులు వెంటనే సీజ్ చేయాలని ఆత్మకూరు డి.ఎస్.పి.కి, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రాములుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జి చెన్నుపల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ట్రెజరర్ ధర్మయ్య, బి.ఎస్.పి.కార్యకర్తలు పాల్గొన్నారు.

బీద పరామర్శ



ప్రజాశక్తి-కావలి : మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధి యానాదిశెట్టి భార్య లక్ష్మికుమారి, ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో సమాచారం తెలుసుకొన్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, యానాది శెట్టి గృహానికి విచ్చేసి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, మనో ధైర్యం నింపి, విచారం వ్యక్త పరిచారు. తదుపరి యానాది శెట్టి కుమార్తె మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, అల్లుడు శ్రీకాంత్‌లతో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుకొన్నారు. అమరాయాదగిరి సుబ్బరాయుడు గుప్తా, గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, సువర్ణ హోమ్‌నీడ్స్ శ్రీను, కుర్రా, సూర్య నారాయణ, ప్రసన్నాంజనేయులు, బాలకృష్ణ, జెన్నీ, దస్తగిరి, ఖాదర్ బాషా, సుధాకర్, మురళి, తదితరులు హాజరయ్యారు.

జీతాలందక గ్రీన్ అంబాసిడర్ల పస్తులు



ప్రజాశక్తి-జలదంకి : జీతాలు అందక సచివాలయ గ్రీన్ అంబాసిడర్లు 20 నెలలుగా అర్ధాకలితో విధులు నిర్వహిస్తున్నారని వారికి జీతాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం ఎదుట గ్రీన్‌అంబాడిర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవరపాడు, కృష్ణాపాడు పంచాయతీలలోని గ్రీన్ అంబాడిర్లు, మండల గ్రీన్ అంబాసిడర్లు సంఘం అధ్యక్షులు వట్టికాల మల్లికార్జున అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించకపోతే నిరాహార దీక్ష చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఎంపిడిఒ శ్రీధర్ బాబుకు మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, లీలమ్మ, మస్తాన్, కృష్ణయ్య, శ్రీనయ్య, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

భోజన పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు శిశు సంరక్షణ అధికారిణి సి హెచ్ పద్మజకుమారి సహకారంతో భోజన పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి తన సహకారం కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, మేనేజర్ బి ఎస్ ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

బంద్‌కు టిఎన్ఎస్ఎఫ్ నోటీస్

ప్రజాశక్తి-వరికుంటపాడు

రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించాలని టిఎన్ఎస్ఎఫ్, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, ఎఐఎస్ఎ, ఎఐడిఎస్ఒ ఆధ్వర్యంలో బందుకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండలంలోని 24 పంచాయతీల్లో ఉన్న అన్ని పాఠశాలలలోని ఉపాధ్యాయులకు బంద్ నోటీసులను టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యార్థుల సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల కారణంగా విద్యారంగం సంక్షోభంలో కూరుకు పోతుందన్నారు. కనుక విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చామన్నారు. ఈ బంద్‌కు ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అరెకొండ వెంకటరత్నం, గొల్లపల్లి గోపి, సాయి మధు, హరికృష్ణ, శ్రీకాంత్, వేణు తదితరులున్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : విద్యా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన బంద్ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు సహకరించాలని టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఆల్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. అందులో భాగంగా సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలకు, ప్రధానోపాధ్యాయులకు వినతి పత్రాలను అందించారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు అథవేని రఘురామయ్య, తెలుగు యువత నాయకులు రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన విజ్ఞప్తులకు పరిష్కారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అధికారులు బాధితుల సమస్యలు గుర్తించి వెంటనే వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అసిస్టెంట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో స్పందన కార్యక్రమం ఆర్‌డిఒ ఎస్ కరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ చైతన్య స్కూల్ బస్సు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ కాలువలో పడడంతో పాఠశాల సిబ్బంది స్వల్ప గాయాలతో బయటపడిన ఘటనపై విచారించి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు.

నేడు వేంపాడులో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని వేంపాడు పంచాయతీలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ విజయభాస్కర రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రభుత్వం అందించే ధ్రువీకరణ పత్రాలతో పాటు మిగతా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై వివరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు గ్రామస్తులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.